# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్, మచిలీపట్నం.

PACS-H.R CELL/2024-25 తేది. 11.07.2024

## సర్క్యులర్

విషయము : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యందు హెచ్.ఆర్. పాలసీను అమలుపరచుటకు రాష్ట్ర స్థాయి సాధికార కమిటీ నందు (SLEC - State Level Empourment Committee) సూచించబడిన విషయములను తెలియజేయుట – గురించి.

సూచిక : 1. జి.ఓ.యమ్.యస్.నెం.36, అగ్రికల్చరల్ & కోపరేషన్ (Coop.-IV) డిపార్ట్‌మెంట్, తేది.01.03.2019.
2. 10.04.2023 SLEC సమావేశము నందు ఆమోదింపబడిన H.R Policy విధివిధానములు.
3. 28.02.2024 SLEC సమావేశము నందు ఆమోదింపబడిన H.R Policy విధివిధానములు.
4. ఆప్కాబ్ వారి తేది.23.01.2024 గల లేఖ.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల యందు పనిచేయుచున్న సిబ్బందికి సంబంధించి పాటించవలసిన విధివిధానములను స్పష్టముగా సూచిక 1 నందు గల జి.ఓ.యమ్.యస్.నెం.36, అగ్రికల్చరల్ & కోపరేషన్ (Coop.-IV) ద్వారా డిపార్ట్‌మెంట్ వారు తెలియజేయుట జరిగినది. సూచిక 2 మరియు 3వ దాఖలా జరిగిన SLEC సమావేశముల నందు సంఘముల నందు అనుసరించవలసిన H.R Policy విధివిధానములను మరియు అందులో చేయబడిన మార్పుల గురించి తెలియజేయుట జరిగినది.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల నందు పనిచేయుచున్న సిబ్బందికి సంబంధించి SLEC కమిటీ నందు తీర్మానించబడిన నియమనిబంధనలు దిగువ తెలుపబడిన విధముగా కలవు.

**POOL ACCOUNT :-**

H.R Policy ప్రకారం సంఘముల నందు పని చేయు సిబ్బంది యొక్క జీతభత్యములు సూచిక 1లో తెలుపబడిన జి.ఓకు అనుగుణంగా డి.సి.సి.బి ల నందు మాత్రమే ఇవ్వవలెనని SLEC సమావేశము నందు తీర్మానించడమైనది.

1. SLEC తీర్మానము ప్రకారం ప్రతి సంఘము వారు విధిగా జీతభత్యముల కొరకు సంబంధిత బ్రాంచి నందు కరెంట్ ఎకౌంట్‌ను ప్రత్యేకముగా తెరువవలెను.
2. సంఘము నందు పనిచేయు ప్రతి ఉద్యోగి విధిగా ఒక సేవింగ్స్ ఖాతాను డి.సి.సి.బి నందు తెరువవలెను.
3. జీతభత్యముల తాలూకా లావాదేవీలన్నియూ సదరు ఖాతా నందు మాత్రమే జరుగవలెను.
4. POOL ACCOUNT నందు జరుగు అన్ని లావాదేవీలు బ్రాంచి మేనేజరు మరియు సూపర్‌వైజర్ల అనుమతితో మాత్రమే జరుగవలెను. లేని ఎడల అట్టి లావాదేవీలకు పూర్తి బాధ్యత బ్రాంచి మేనేజరు మరియు సూపర్‌వైజర్లు వహించవలసియున్నది.
5. సంఘముల యందు వసూలు చేయబడిన ఆదాయము (income interest / non credit income) మొత్తము బ్రాంచి నందు గల POOL అకౌంట్ నందు మాత్రమే జమచేయవలెను.
6. స్టేట్ గవర్నమెంట్ వారు నాబార్డ్ నిబంధనల ప్రకారం సంఘము నందు పనిచేయు సిబ్బందికి జీతభత్యములు ఇవ్వలేని బలహీన సంఘముల కొరకు District Level Supporting Fund (DLSF)ను ఏర్పాటు చేయుట జరిగినది.

Scanned with OKEN Scanner

7. బలహీన సంఘముల నందు imbalance పెరగకుండ సంఘ సిబ్బంది, బ్రాంచి మేనేజరు, సూపర్‌వైజర్లు తగు చర్యలను తీసుకొనవలెను.

8. అన్ని సంఘముల యొక్క జీతభత్యములు డి.సి.సి.బి బ్రాంచీల నందు మాత్రమే యివ్వవలసియున్నది. కనుక అదనపు ఖర్చులు, అనవసరపు ఖర్చులు సంఘము నందు నమోదు చేయరాదు. ఇతరత్రా ఖర్చులు (Board Meeting / General Body Meetings etc.,) వున్న ఎడల ముందుగా బ్రాంచి మేనేజరు అనుమతిను తీసుకొనవలెను.

<u>దినసరిభత్యము</u> :-

తేది.28.02.2024న జరిగిన SLEC సమావేశము నందు దినసరిభత్యము 138.30%గాను మరియు స్లాబ్ రేటు 0.15% సవరించబడినదిగా తెలియజేయుచు అన్ని సంఘముల నందు పనిచేయుచున్న సిబ్బందికి వర్తించునని తెలియజేయడమైనది. సూచిక 4 దాఖలా సవరించబడిన దినసరిభత్యమును ఆప్కాబ్ వారు అన్ని డిసిసిబిలకు తెలియజేయుట జరిగినది.

సంఘము నందు ఎటువంటి అవకతవకలు అనగా ఆర్థిక మరియు ఆర్థికేతర అవకతవకలు జరుగకుండా ఉండుటకు బ్రాంచి మేనేజరు మరియు సూపర్‌వైజర్లు తరచుగా సంఘమును సందర్శించి అన్ని రికార్డ్సను తనిఖీ చేయవలెను. లేని ఎడల పూర్తి బాధ్యత బ్రాంచి మేనేజరు మరియు సూపర్‌వైజర్లు వహించవలసియున్నది. ఏ సంఘమునందైనను తేడాలు గమనించిన ఎడల వెంటనే స్పెషల్ రిపోర్ట్ ద్వారా DLEC Convener కు తెలియజేయవలసియున్నది.

కావున, అందరూ బ్రాంచి చీఫ్ మేనేజర్లు, మేనేజర్లు మరియు సూపర్‌వైజర్లు SLEC సమావేశములో తీర్మానించబడిన పైన తెలుపబడిన అంశములను గమనించి వాటికి సంఘముల యందు మరియు సంఘ ఉద్యోగులు తప్పకుండా పాటించులాగున చర్యలను తీసుకొనవలసినదిగా ఆదేశించడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

టు,
అన్ని పిఏసియస్‌ల సి.ఇ.ఓలకు
అందరు బ్రాంచి చీఫ్ మేనేజర్లకు / మేనేజర్లకు / సూపర్‌వైజర్లకు.

నకలు,
అందరు ఎ.జి.యంలు / డి.జి.యంలు / జి.యంలకు.
అన్ని డి.సి.పి.సిలకు.

Scanned with OKEN Scanner